క్లుప్తంగా

బస్ పాస్‌ల పంపిణీ



బస్‌పాస్‌లు పంపిణీ చేస్తున్న డిపో మేనేజర్

వాజేడు: మండల కేంద్రంలోని స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వివిధ గ్రామాలకు 70 మంది దివ్యాంగులకు 50 శాతం రాయితీ బస్‌పాస్‌లను వరంగల్ –2 డిపో మేనేజర్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జ్యోష్న, ఆర్టీసీ కంట్రోలర్ శంఖర్‌లు మంగళ వారం పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సీసీ మల్లాచారి, శంఖరమ్మ, సత్యనారాయణ ఉన్నారు.

ఆరోగ్య మహిళ కేంద్రంలో వైద్య పరీక్షలు



వెంకటాపురం(కె): మండలంలోని తిప్పాపురం ఆరోగ్య మహిళ కేంద్రంలో మంగళవారం ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 92 మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేకరించి ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు ఆమె తెలిపారు. వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ



బ్యాగ్‌లు, బుక్కులు అందజేస్తున్న నాగరాజు

ములుగు రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పింగిళి నాగరాజు మంగళవారం బ్యాగులు, నోట్‌బుక్కులు అందించారు. మండలంలోని బంజరుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రవాస భారతీయురాలు బుర్ర హరిత సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాదించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి, వరంగల్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శరత్‌బాబు, ఎస్ఎంసీ చైర్మన్ గణపతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీరయ్య మృతి తీరనిలోటు



పూలమాల వేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మాజీ జీసీసీ సేల్స్‌మెన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వీసం వీరయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మండల కేంద్రానికి చెందిన వీరయ్య కాన్సర్‌తో మృతి చెందగా మంగళ వారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, మైనారిటీ సెల్ సీనియర్ నాయకుడు ఖలీల్ ఖాన్, దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లయ్య, జిల్లా యూత్ కార్యదర్శి గౌస్, టౌన్ అధ్యక్షుడు సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ మొహమ్మద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వినయ్‌కుమార్, సహాయ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కాటారం: బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు బొడ్డు రాజబాబు నియమితులయ్యారు. మండల అధ్యక్షుడు తోట జనార్దన్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, జక్కు రాకేశ్, మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజబాబు పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

కాటారం: ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే రెవెన్యూ శాఖాపరంగా చర్యలు తీసుకోవడం తోపాటు పోలీస్‌శాఖ ద్వారా కేసులు నమోదు చేయిస్తామని తహసీల్దార్ జివాకర్‌రెడ్డి హెచ్చరించారు. కాటారం శివారులోని సర్వే నంబర్ 41లో గల ప్రభుత్వ భూమిని పలువురు ఆక్రమించి సాగు చేయడానికి ట్రాక్టర్‌తో దున్నించారు. సమాచారం అందుకొన్న తహసీల్దార్ జివాకర్‌రెడ్డి, ఆర్ఐ వెంకన్న మంగళవారం భూమి వద్దకు చేరుకొని వివరాలు సేకరించారు. ఆక్రమణకు పాల్పడిన వారి వివరాలు తెలుసుకొని నమోదు చేసుకొన్నారు.

ముంపు సమస్య పరిష్కరించాలి



ఏటూరునాగారం: కరకట్ట రాళ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంగపేట: గోదావరి ఒడ్డున నిరసన తెలుపుతున్న ముంపు బాధితులు

ఏటూరునాగారం: గోదావరి ముంపు సమస్యను పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. గోదావరి ముంపుకు గురవుతున్న ప్రజలు, రైతుల్లో మళ్లీ ఆందోళన మొదలైందని అన్నారు. మండలంలోని రామన్నగూడెం కరకట్ట పనులను పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు రామన్నగూడెం గోదావరి కరకట్ట కోతకు గురై ఏజెన్సీ ప్రాంతాన్ని అతలాకుతులం చేసిందన్నారు. కరకట్ట మరమ్మత్తుకు ఇరిగేషన్ శాఖ నాలుగు కోట్ల నిధులను మంజూరు చేసి మరమ్మతులను ప్రారంభించిందన్నారు. కానీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ తుపాకుల గూడెంలో బాంబులతో పగలగొట్టిన రాళ్లను కరకట్ట రివిట్‌మెంట్ పనులకు వాడుకున్నారని ఆరోపించారు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు రాళ్లు జారిపోవడంతో మళ్లీ గోదావరి ముంపుకు గురయ్యే ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకొని సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని కరకట్ట పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిన్నఎల్లయ్య, జిల్లా మైనారిటీ సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, యూత్ ప్రధాన కార్యదర్శి గౌస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మధుబాబు, టౌన్ అధ్యక్షుడు సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు రియాజ్, మండల యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంగపేట: మండల కేంద్రంలోని పొదుమూరు గోదావరి ముంపు సమస్యను పరిష్కరించాలని గోదావరి ముంపు ప్రాంత బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరి ఒడ్డు వద్ద మంగళ వారం నిరసన తెలిపారు. గోదావరి వరద కారణంగా మండల కేంద్రంలోని దొంగల ఒర్రె నుంచి పుష్కరఘాట్ వరకు సాగుభూములు ముంపుకు గురి కాకుండా కరకట్ట నిర్మాణం చేపడతామని 2015 సంవత్సరం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హామీలు ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు హామీ నిలబెట్టుకోలేదని ఆగ్రహించారు. గోదావరి ముంపు ప్రభావం వలన సుమారు వంద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వరదలకు ముంపుకు గురైన సందర్భాల్లో అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించి కంటి తుడుపు చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మళ్లీ ముంపు భయం పట్టుకుందని అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముంపు ప్రాంత బాధితులు గుగ్గిళ్ళ సురేష్, బేత నర్సింహారావు, దాసరి సమ్మక్క, కాట ఆదిలక్ష్మి, బోడ పుల్లయ్య, దాసరి ఎల్లయ్య, లంజపెల్లి చిన్న లాలయ్య, లంజపెల్లి మదనమ్మ, దాసరి రాజేశ్వరి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో సహస్ర ఘటాభిషేకం



శివలింగానికి జలాభిషేకం చేస్తున్న భక్తులు



అన్నదాన కార్యక్రమానికి హాజరైన భక్తులు



ప్రత్యేక అలంకరణలో అన్నపూర్ణేశ్వరి శివలింగం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం 20వ వార్షికోత్సవ పూజలను అర్చకుడు రాజ్‌కుమార్‌స్వామి ఘనంగా జరిపించారు. 2003 పుష్కరాల సమయంలో ఆలయాన్ని పునఃప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. జూలై 4వ తేదీన ప్రతి ఏడాది వార్షికోత్సవం జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందని ఆయన తెలిపారు. ఉదయం నుంచి పంచామృత అభిషేకాలతోపాటు అర్చనలు జరిపించారు. సమీపంలోని జంపన్నవాగు, చేతి పంపుల నుంచి నీటిని తెచ్చి సహస్ర ఘటాభిషేకం పూజలు నిర్వహించారు. సహస్ర ఘటాభిషేకంలో భాగంగా శివలింగంపై భక్తులు జలాభిషేకం చేసి భక్తిని చాటుకున్నారు. అలాగే అన్నపూర్ణేశ్వరిగా శివలింగానికి అన్నంతో తీర్చిదిద్ది అలంకరించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంతో పాటు ఆయా గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీటీసీ కుమ్మరి స్వప్న ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ చైర్మన్ రఘు, రామాలయం కమిటీ మాజీ చైర్మన్ పోగుల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కన్నాయిగూడెం: సికిల్ సెల్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక వైద్యాధికారి అభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో గల విద్యార్థులకు సికిల్‌సెల్ వ్యాధి పై అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. 65 మంది విద్యార్థుల నుంచి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సికిల్‌సెల్ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కవిత, లత, హాస్టల్ వార్డెన్ సంతోష్ కుమార్, లక్షణ్ తదితకులు పాల్గొన్నారు.

శ్రీధర్‌వర్మను అధ్యక్షుడిగా నియమించాలి



మాట్లాడుతున్న ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ రమేష్

మంగపేట: మండలంలోని అకినేపల్లిమల్లారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు వత్సవాయి శ్రీధర్‌వర్మను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరారు. ఈ మేరకు మంగళవారం తిమ్మంపేట క్రాస్‌రోడ్డు వద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల నాయకులు, సీనియర్ నాయకులతో సమావేశమై మాట్లాడారు. శ్రీధర్‌వర్మ తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి పదవులు ఆశించకుండా రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రమించారని గుర్తు చేశారు. కార్యకర్తలు ఆయన నాయకత్వంలో పనిచేేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాన్ని సేకరించాలని కోరారు. మంగపేట ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ తోట రమేష్, బీఆర్ఎస్ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి బాడిష నాగరమేష్, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు లక్ష్మి, నాయకులు నర్సింహారావు, నర్సయ్య, వీరస్వామి, ప్రవీణ్, శ్రీను, నాగేందర్, శ్యామ్, శ్రీను, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెతోనే హక్కుల సాధన



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

ములుగు రూరల్: సమ్మెకు దిగితేనే హక్కులను సాధించవచ్చని పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ రత్నం రాజేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు వేతనాల పెంపు, అర్హులైన వారిని పర్మనెంట్ చేయలేదని తెలిపారు. హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఈ నెల 06వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం సరియైనది కాదన్నారు. రెండు, మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. జీఓ 51 సవరించాలని కోరారు. అర్హులైన కారోబార్‌లను పంచాయితీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. వివిధ సమస్యల పరిష్కారానికి సమ్మె చేపడుతున్నట్లు ప్రకటించారు. కో కన్వీనర్ విజేంద్రాచారి, నాయకులు బుడిమె సదయ్య, భాస్కర్, కల్యాణ్, రవి, సారయ్య, రఘు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



ఏపీఓకు వినతి పత్రం అందజేస్తున్న బాలకృష్ణ

ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీఆర్టీ పోస్టులను భర్తీ చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిశె బాలకృష్ణ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఐటీడీఏ ఏపీఓ వసంతరావుకు మంగళవారం వినతి పత్రం అందించారు. సీఆర్టీ పోస్టులను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి భర్తీలను పారదర్శంగా చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఉట్నూరు ఐటీడీఏ పరిధిలో సీఆర్టీల నియామకం జరిగిందని గుర్తు చేశారు. ఏటూరునాగారం పరిధిలో సబ్జెక్టుల వారీగా పోస్టులు ఖాళీ ఉండడంతో విద్య కుంటుపడుతుందన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సీఆర్టీలు సక్రమంగా విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన విద్యను మానిటరింగ్ చేసేందుకు డిప్యూటీ డీఈఓను నియమించాలని కోరారు. విద్యార్థులకు పుస్తకాలు, నోటు బుక్కులను సమయానికి ఇవ్వాలని కోరారు.

కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలి



జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ములుగు రూరల్: పౌరసరఫరాల శాఖలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సివిల్‌సప్లై కార్పొరేషన్ నుంచి నేరుగా వేతనాలు చెల్లించాలని ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములుకు వినతిపత్రం అందించారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలని కోరారు. ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు నాంపెల్లి రాకేష్, అశోక్, విజేందర్, తాహెర్, రాజు, సంతోష్, నరేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిరావాలి



ములుగు రూరల్: మాట్లాడుతున్న కృష్ణవేణి నాయక్



ఎస్ఎస్‌తాడ్వాయి: మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి



మంగపేట: మాట్లాడుతున్న తాటి కృష్ణ

ములుగు రూరల్: హనుమకొండ పట్టణంలో ఈ నెల 08వ తేదీన బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన బీజేపీ సంకల్ప బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురారాలు అజ్మీర కృష్ణవేణినాయక్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఖాజీపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. జిల్లాలోని నలుమూలల నుంచి బీజేపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి రమేష్, రవీంద్రాచారి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, రాకేష్‌రెడ్డి, కృష్ణాకర్, సురేందర్, పరమేశ్వర్, రాజ్ కుమార్, కవిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: ఈనెల 8వ తేదీన హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభకు మండలంలోని బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరు కానున్నట్లు వెల్లడించారు. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లెల రాంబాబు అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేయగా ఆయన హాజరై మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు అమృత్ సిటీ, స్మార్ట్ సిటీ కింద వేల కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా మంజూరు చేయకుండా నిధులను ఏళ్ల తరబడి నిరుపయోగం చేసందని విమర్శించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణినాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, మహిబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ దేవేందర్ రావు, మండల ప్రధానకార్యదర్శి లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాక నర్సింగరావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మాదరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు గట్టు వంశీ, నాయకులు రఘు, చిన్న, స్వామి, శ్రీను, రవి, నారాయణ, నాగేశ్వరరావు, రమేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పాయం నవీన్ పాల్గొన్నారు.

మంగపేట: ఈనెల 08వ తేదీన హన్మకొండలో నిర్వహించే బీజేపీ బహిరంగ సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు లొడె శ్రీనివాస్ అధ్యక్షతన మంగళ వారం జరిగిన సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని కోరారు. నాయకులు జనార్ధన్, వెంకట్‌రెడ్డి, సురేష్, సురేష్, రఘు, రాంబాబు, నరెందర్, రతన్‌సింగ్, సుధాకర్‌రెడ్డి, రాజు, యాకస్వామి, సత్యనారాయణ, శ్రీనివాసాచారి, సమ్మయ్య, సాంభశివరావు, సుధాకర్, యంగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: హనుమకొండలో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిబాబు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చి, ప్రపంచంలో నలుమూలల దేశాధినేతలు మెచ్చిన ప్రపంచ నాయకుడు మోదీ అన్నారు. ఖాజీపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్నారని, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సత్యం, మండల ఉపాధ్యక్షుడు సంపత్, యువ మోర్చా మండల అధ్యక్షుడు చక్రవర్తి, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు జనార్దన్, పెళ్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కృష్ణ, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం



11 కేవి విద్యుత్ తీగపై విరిగిపడిన చెట్టు

వాజేడు: మండలంలో మంగళవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. జగన్నాథపురంలో భారీ వర్షం పడడంతో వరద నీరు ఇళ్లలోకి ప్రవహిచింది. వాజేడు, జగన్నాథపురంలో ఈదురు గాలులతో చెట్లు ప్రధాన రహదారిపై విరిగి పడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం(కె) నుంచి వచ్చే 11 కేవి విద్యుత్ లైన్లపై చెట్టు విరిగి పడింది. అలాగే మండల కేంద్రంలోని గొళ్లగుట్ట ప్రాంతంలో పిడుగు పడటంతో విద్యుత్ స్తంభానికి బిగించి ఉన్న ఇన్సులేటర్ కాలిపోయింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు రాత్రికి రాత్రికే 11 కేవి విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేపట్టి కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేశారు.

స్థానికత ఆధారంగా నియామకాలు చేపట్టాలి



ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ములుగు: స్థానికత ఆధారంగా పోలీస్ నియామకాలు చేపట్టి జీఓ 46ను రద్దు చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవిచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఎస్సై లక్ష్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా విరమింపజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృష్ణా ఆదిత్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడారు. పోలీసు నియామకాల్లో ములుగు జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లా వాసులకు కేవలం 2 శాతం ఉద్యోగాలు కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అన్ని జిల్లాల మాదిరిగా ములుగు జిల్లాకు ప్రత్యేక కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నిరుద్యోగులకు అన్యాయం చేస్తే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవియాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, నల్లెల్ల భరత్, కంబాల రవి, నాగరాజు, గణేష్, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, అశోక్, రేవంత్, శ్రీకాంత్, వంశీధర్‌రెడ్డి, సుమన్, వంశీకృష్ణ, తిరుపతి, షకీల్, భద్రయ్య, రఘు, శంకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పంచాయతీ కార్మికుల సమ్మె

వెంకటాపురం(కె) : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని సీఐటీయు మండల కార్యదర్శి నర్సింహాచారి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులు సమావేశం నిర్వహించారు. ఈ నెల 6వ తేది నుంచి సమ్మెకు దిగుతున్నట్లు తెలిపారు. తాటి శ్రీను, రంజిత్, విష్ణు, విజయ్, ప్రవీణ్, కిరణ్ ఉన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి

ఏటూరునాగారం: రాష్టంలో నెలకొన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు, హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు మైపతి సంతోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఏటీఎఫ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పాటు పిల్లలకు అందించే విద్యకు దశాబ్ది ఉత్సవాల్లో దేశంలోనే మంచి పేరు వచ్చిందన్నారు. కానీ ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాలు, జీవితాలు మాత్రం మారే పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. సరియైన సమయంలో వేతనాలు అందించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన బకాయిలను పెండింగ్‌లో ఉంచడం ద్వారా ఉద్యోగులకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. గడిచిన 9 ఏళ్లలో ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో విద్య చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పడంతోనే సరిపోతుందన్నారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక



ఆకాశ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

భూపాలపల్లి అర్బన్: మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన విద్యార్థి కొమ్ము ఆకాశ్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో ఆకాశ్‌ను ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. ప్రతి ఏడాది పాఠశాల నుంచి బాసర ట్రిబుల్ ఐటీ ఎంపిక కావడం సంతోషకరమైన విషయమని ప్రధానోపాధ్యాయులు అమరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రచారి, సురేందర్, ప్రసాద్, కార్తీక్, శ్రీలత, షహిదాబేగం ,రజియా, తదితరులు పాల్గొన్నారు.